# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు : 8
PAGES




మంచిర్యాలలోని హిందీ హైస్కూల్‌లో ఓటు వేసి సిరా చుక్క చూపిస్తున్న యువతి



రామకృష్ణాపూర్ : ఓటు హక్కును వినియోగించుకున్న చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ దంపతులు



మంచిర్యాలటౌన్ : బీఆర్‌ఎస్ అభ్యర్థి దివాకర్‌రావు, కుటుంబ సభ్యులు



ఆసిఫాబాద్ : సిరా చుక్క చూపిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి



నెన్నెల : సిరా చుక్క చూపిస్తున్న దుర్గం చిన్నయ్య, కుటుంబ సభ్యులు



కాగజ్‌నగర్ : ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప, కుటుంబ సభ్యులు

మంచిర్యాలలోని హమాలీవాడ ఫారెస్టు కార్యాలయంలో ఓటు వేసేందుకు లైన్‌లో ఉన్న ఓటర్లు





# ఓటెత్తారు..

.. 2, మధ్యపేజీలో

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోలింగ్ ప్రశాంతం**

- ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు, అధికారులు
- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు
- సమయానికి కేంద్రంలో ఉన్న వారు ఓటేశారు..
- భారీ సంఖ్యలో తరలివచ్చిన యువ ఓటర్లు
- ఉదయం మందకొడిగా.. మధ్యాహ్నం పెరిగిన ఓటర్లు..
- ఈవీఎంలు, వీవీ ప్యాట్లు స్ట్రాంగ్ రూంలకు తరలింపు

## ఎల్లుండే ఓట్ల లెక్కింపు..

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో** అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసింది. చెదురు మదురు ఘటనలు, అక్కడక్కడా ఈవీఎంలు మొరాయించడం మినహా ఏమి జరుగలేదు. ఉదయం పోలింగ్ మందకొడిగా సాగగా.. మధ్యాహ్నం వరకు పుంజుకుంది. నాలుగు గంటల వరకు ఆదిలాబాద్‌లో 73.58, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో 71.63, మంచిర్యాలలో 70.71, నిర్మల్‌లో 71.47 శాతం ఓటింగ్ నమోదైంది. కాగా, బీఆర్‌ఎస్ అభ్యర్థులు, అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వినియోగించుకున్నారు. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో నాలుగు గంటల వరకు.. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఐదు గంటల వరకు పోలింగ్ ముగిసింది. ఈ సమయంలో కేంద్రాలకు వచ్చి క్యూలో నిలబడ్డవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఓటింగ్ ముగిసిన వెంటనే సిబ్బంది ఈవీఎంలు, వీవీ ప్యాట్లను స్ట్రాంగ్ రూంలకు తరలించారు. అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయగా.. ఎల్లుండి(ఆదివారం) ఓట్లు లెక్కించనున్నారు.

*- మంచిర్యాల ప్రతినిధి/కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 30(నమస్తే తెలంగాణ)*

### సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలవారీగా పోలింగ్ శాతం..

| | |
|---|---|
| ఆదిలాబాద్ | 73.58 |
| కుమ్రంభీం ఆసిఫాబాద్ | 71.63 |
| నిర్మల్ | 71.47 |
| మంచిర్యాల | 70.71 |



ఈవీఎం, వీవీ ప్యాట్లతో మంచిర్యాలకు చేరుకున్న సిబ్బంది



మంచిర్యాలలో స్ట్రాంగ్ రూం వద్ద పోలీసుల బందోబస్తు



లక్షెట్టిపేట మండలం సూరారంలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధురాలు

పాత మంచిర్యాలలోని ఓ పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావు లైన్‌లో నిలుచున్న ఓటర్లకు కుర్చీలు వేయాలని అధికారులకు చెప్పాడు. అనంతరం పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లి సెల్‌ఫోన్ బయటికి తీశాడు. విషయం తెలియడంతో ఇరు పార్టీల శ్రేణులు అక్కడికి రావడంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

భీమారం మండల కేంద్రంలోని ఓ పోలింగ్ బూత్‌లో ఈవీఎం బాక్సులను ఎత్తుకెళ్లారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

కాగజ్‌నగర్‌లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపిస్తూ బీజేపీ అభ్యర్థి హరీశ్‌బాబు, బీఎస్పీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ ధర్నాకు దిగారు. ఈ క్రమంలో అక్కడికి వచ్చిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులతో ఆ రెండు పార్టీల నాయకులు గొడవకు దిగారు. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు.